

# ఆనాటి అపురూప చిత్రాలు
## ఈనాటి సమగ్ర పరిచయాలు

- ప్రొ.డా.జ్ఞానేశ్వర రావు కె.వి.ఎస్



*సినిమా రంగంలో విజయావారి బేనర్‌కి ఒక ప్రత్యేకతవుంది. వారు పక్కా సినిమా స్క్రిప్ట్ తయారుచేసుకునిగాని చిత్రీకరణ మొదలుపెట్టే ప్రశ్నే లేకుండా ప్రతి  సంవత్సరం సంక్రాంతి కానుకగా సినిమాలు రిలీజు చేసేవారు. భవిష్యత్తులో ఎదురులేని హీరో, హీరొయిన్లుగా ఎదిగినప్రముఖులు, లబ్ధప్రతిష్ఠులు తొలిరోజుల్లో నెలవారీ జీతాలతో 'ఇగో ప్రాబలమ్స్' తలెత్తకుండా దర్శక, నిర్మాతలకి లోబడి క్రమశిక్షణతో ఒకే త్రాటిపై నడిచి పనిచేసేవారు. సాంకేతికబృందం సరేసరి-అంతా కలిసి ఒకే కుటుంబంలా మసలుకునేవారు. అది సినిమాల స్వర్ణ యుగం. అందువల్ల సినిమాచూస్తున్నంతసేపూ వినోదంతోపాటు ప్రేక్షకులు ఆయా పాత్రలతో తాదాత్మ్యంచెంది సన్నివేశపరంగా ఆయా అనుభూతులను నవరసభరితంగా పంచుకోవడం జరిగేది. పాటలుగాని, నృత్యాలుగాని అశ్లీలం చోటుచేసుకోకుండా సందర్భానుసారంగా, సాంప్రదాయరీతిలో పాలల్లో నీళ్ళలాగా కలిసిపోయి ఆహ్లాదాన్ని కలిగించేవి.*

*హాస్యం పాత్రోచితంగా కథాస్రవంతిలో కలిసిపారేది. వాస్తవికత,నాటకీయత, కాల్పనికత,సృజనాత్మకత సమపాళ్ళలో రంగరించినట్లుగా పదుగుపేకగా సాగేవి. ఒక దృశ్యకావ్యాన్ని ఆవిష్కరించడంలో నటీనటులు పోటీపడి నటించడమేగాక డైరెక్టర్ నుండి లైట్‌బోయ్   వరకు కథాచర్చల్లో పాల్గొని శ్రద్ధాసక్తులు చూపేవారు. 'జనం కోరేది మనం చేయాలి' అనే సంకల్పంతో జనరంజకంగా వినోదాన్ని అందించేవారు. 'షావుకారు' మొదలుకొని 'బృందావనం' వరకు  ఎన్నో సినిమాలు తదుపరి చిత్రాలకు ఒరవడిగా , గీటురాళ్ళగా వెలిశాయి.(బ్లాక్ బస్టర్ క్లాసిక్స్‌తో  పాటు కొన్ని ఫ్లాప్స్ కూడా జతగూడటం అనూహ్యం!)*

*అంతేకాక 'విజయా పతాక' సినిమాల్లోఎవరినీ నొప్పించకుండా సమకాలీన సాంఘిక సామాజిక సమస్యల ప్రస్తావన ఉండేది. పాటలు సందేశాత్మకంగా ఉండేవి. సంభాషణలు నిజజీవితానికి దర్పణం పట్టేవిగా మలచబడేవి. ఏ పాత్ర నిర్మాణంలోనూ అనౌచిత్యం కనిపించకపోగా, ఆ పాత్రలేనట్లు ఊహిస్తే లోటుగా,వెలితిగా, అసహజంగా అనిపించేది. ఆ 'జిగిబిగి' అంత పకడ్బందీగా ఉండేది. సంభాషణాచాతుర్యానికీ, చమత్కారాలకీ , సామెతలకీ, జాతీయాలకీ, లోకోక్తులకీ, నానుడులకీ కొదవలేదు. మాటలు,పాటలు సానబట్టిన చురకత్తుల్లా పదునుగా, మణిమాణిక్యాల్లా తళుక్కుమంటూ, కొత్త ఆవకాయఘాటులా చురుక్కుమంటూ, తేటతెనుగు తేనెలూరుతూ, భాషనేర్చేవాళ్ళకు  పాఠ్యగ్రంథాల్లా ఉండేవి. మచ్చుకి ఒక్క పొల్లుమాటకూడా కానరాకుండా ప్రసిద్ధరచయితలు శ్రద్ధ తీసుకునే వాళ్ళు. పాటలు రసగుళికలే! గాత్రశుద్ధిగల గాయనీ గాయకుల  గళాలనుండి జాలువారి అజరామరంగా ఆబాలగోపాలపు నాలుకలపై నర్తించేవి. కళ, ఫొటోగ్రఫీ, సినిమటోగ్రాఫీ బ్లాక్ అండ్ వైట్ రోజుల్లో కూడా అత్యున్నత ప్రమాణాల్లో అబ్బురపాటుగొలిపేవి. సాధారణ ప్రేక్షకుడిని కూడా సహజత్వంతో మొదలుపెట్టి, ఊహాలోకాల్లోకి తీసుకుపోయేవి.అంతర్లీనంగా సమాజానికి మేలుచేసే ఏదో ఒక సందేశం లేకుండా ఏ సినిమా ఉండేదికాదు.*

# గుండమ్మ కథ - 4

గంటన్న: చెల్లాయ్.. పట్టుకొచ్చాను పాలేరుని.

ఆంజ: మర్యాదగా మాట్లాడు. నేనేం గొడ్డుననుకున్నావా పట్టుకు రావడానికి.? నేనేవచ్చాను.

ఆంజనేయప్రసాద్,గుండమ్మ పరస్పరం ఎగాదిగా చూసుకుంటారు.

గుండమ్మ: వీడూ వీడి అవతారం! పనిచేసేట్టేవుంది. పొమ్మను. పొమ్మను.

ఆం: మర్యాదగా మాట్లాడండి. కూటికి పేదైనా కులానికి కాదు. మర్యాదగా పనిచెప్పండి. చేసేస్తాను, మీదేకులం?

గుం: మేం కాపులం.

ఆం: మేమూ పెద్దకాపులమేలే. –కింద నేలపై కూర్చుంటాడు.

గుం: పెదకాపులా. ఏ కాపులైతే మాకెందుకు? అదీఇదీ అనకుండా మేం చెప్పిన పని సరిగా చెయ్యాలి. అంతే.

ఆం: అది మీరుపెట్టే తిండినిబట్టి ఉంటుంది. ఒకపూట తిండిపెడితే ఒక మనిషి పని చేస్తాను. జోడు తిండిపెడితే జోడు మనిషి పని చేస్తాను.—— విసనకర్ర తీసి గుండమ్మకి విసురుతాడు.

గుం: ముందు ఆనందపడుతుంది.ఆనక విసనకర్ర తగిలి–– ఆఁ ఆఁ.... ఏంటన్నయ్యా,ఇలాంటి పిచ్చాడిని పట్టుకొచ్చావ్?

ఆం: పిచ్చాడు గిచ్చాడు అంటే నేను పడేవాణ్ణికాదు గుండత్తోయ్.

గుం: గుండత్తా?. నేను నీకు అత్తనట్రా?

ఆం: అత్తంటే తప్పా గంటన్నా?

గంట: ఏమన్నావ్?గంటన్నా?

ఆం: ఔను. అసలు వరస కలపందే మనకి పనిచెయ్యడం చేత కాదులే .నే పోతా.

గంట: ఆపి——ఆగరా.

గుండ: లక్ష్మీ. – లక్ష్మి వస్తుంది.–– లక్ష్మీ.ఈ పిచ్చాడికి కాస్త కూడు పడేసి ఏం పనులు చెయ్యాలో చెప్పు.

ఆం: ఆఁ.కూటికేం తొందర .ఇప్పుడేగా గొంతుదాకా మెక్కిందీ? లక్ష్మిని పరీక్షగా చూసి – అద్సరేగాని ఈ బుల్లెమ్మెవరు?

గుండ: మన బుల్లెమ్మేలే. లక్ష్మి.

ఆం: మన బుల్లెమ్మేగా. ఐతేసరే. చూడు బుల్లెమ్మా. – బొజ్జ నిమురుకుంటూ——బువ్వ బాగా పెట్టాలి. – లక్ష్మి చిరునవ్వునవ్వి ఇంట్లోకి వెళ్ళిపోతుంది. ––ప్రభాకరం,సరోజ మేడ దిగి వస్తారు.

ప్రభాకరం గంటయ్యతో——పెన్ను చూపి : ఈ మూత రావడం లేదు.కాస్త తీసి పెడుదూ.

గంట: ఏం కుర్రాళ్ళోయ్.——అతడు ట్రైచేస్తే మూతరాదు.

ఆం;ఒక్కటి చరిచి——ఎంతసేపు తీస్తావులే. ఇటివ్వు.——నోటితో తీసి ఇస్తాడు.

సరోజ: ఛీఛీ.

ఆం: ఏంటి చిట్టెమ్మా చిరాకుపడతావ్?

సరో: ఏయ్. చిట్టెమ్మాగిట్టెమ్మా అన్నావంటేనా... ఎవడమ్మా వీడు?

ఆం: ఆడుఈడు అంటున్నావ్.జాగ్రత్త. మీ అమ్మంటేనే ఊరుకోలేదు.

గం: మన పాలేరు సరోజా. నేనే తీసుకొచ్చా.

సరో: పాలేరుకి ఇంత చనువివ్వకూడదు.

ఆం: నువ్విచ్చేదేమిటి చిట్టెమ్మా. నేనే తీసుకుంటే. ఐనా పని కుదిరాక నువ్వేంటీ.నేనేంటీ. అంతా ఒకటేగా? —ప్రభాకరంతో: ఇదుగో——పెన్ను ఇచ్చి.——ఇంకేమైనా బుద్దుంటే తీసుకురా. తీసిస్తాను.

గుం: లోపల పనుంటుంది. పో.

ఆం: అలాగే గుండత్తా.

సరో: అన్నయ్యా నేనూ బజారుకెళ్తున్నాం.అక్కయ్యకి చీరలుకొని తీసుకొస్తాం.

గుండ: ––పరధ్యానంగా——అలాగే. —తర్వాత–– అక్కయ్యకి చీరలా?

★★★

పెరట్లో లక్ష్మి రుబ్బురోలుతో పిండి రుబ్బుతూ వుంటుంది. ఆంజ ..వచ్చి పళ్ళెం వెనక్కి జరిపి పక్కన బల్లపై కూర్చుంటాడు.. లక్ష్మి పిండి రుబ్బుతూ వుంటుంది.

ఆం: ఏం బుల్లెమ్మా. ఏమైనా పనుంటే చెప్పు. చేస్తాను.

లక్ష్మి: ఇవాళేం పనుల్లేవు. అన్నీ చేసేశాను.

ఆం: పనిచేస్తానంటే లేదంటావ్. లే. నేను రుబ్బుతా.

లక్ష్మి; వద్దులే. ఇది ఆడవాళ్ళు చేసే పని.

ఆం; పనికి ఆడాళ్ళేటి? మగాళ్ళేటి? ఆడాళ్ళు కందిపోతారని ఈ రోజుల్లో ఈ పనులన్నీ మగాళ్ళే చేస్తున్నారంటగా? నీకు తెలవదూ? నేనే అనుకుంటే  నాకంటే ఎనకదార్లో ఉన్నావే? లేలే.——ఆమెని లేపి తానుకూర్చుని రుబ్బుతూ వుంటాడు: ఏం బుల్లెమ్మా.నేను సరిగ్గా రుబ్బుతున్నానా? ఏం బుల్లెమ్మా. నవ్వుతున్నావ్? మా అయ్య ఏదాంతి. పనులన్నీ చేసుకుంటే పెళ్ళాలు బాగా చూసుకుంటారు అనేవోడు. నీకు తెలవదనుకుంటా. ఇప్పుడు మగాళ్ళతో పోటీ చేస్తున్నారంటగా ఆడాళ్ళు?

పాట:

లేచింది, నిద్ర లేచింది మహిళా లోకం, దద్దరిల్లింది పురుష ప్రపంచం.. లేచింది నిద్ర లేచింది మహిళా లోకం.. ఎపుడో చెప్పెను వేమన గారు.. అపుడే చెప్పెను బ్రహ్మం గారు.. ఎపుడో చెప్పెను వేమన గారు.. అపుడే చెప్పెను బ్రహ్మం గారు.. ఇపుడే చెబుతా ఇనుకో బుల్లెమ్మా... . ఇపుడే చెబుతా ఇనుకో బుల్లెమ్మా విస్సన్న చెప్పిన వేదం కూడ.. లేచింది, నిద్ర లేచింది మహిళా లోకం..

పల్లెటూళ్ళలో పంచాయితీలు.. పట్టణాలలో ఉద్యోగాలు.. పల్లెటూళ్ళలో పంచాయితీలు.. పట్టణాలలో ఉద్యోగాలు.. అది ఇది ఏమని అన్ని రంగముల... అది ఇది ఏమని అన్ని రంగముల, మగధీరుల నెదిరించారు.. నిరుద్యోగులను పెంచారు... లేచింది, నిద్ర లేచింది మహిళా లోకం..

(పాట పాడుతూ బావివద్ద నీళ్ళు తోడటంలో లక్ష్మికి సాయం చేస్తాడు)

చట్ట సభలలో సీట్ల కోసం.. భర్తలతోనే పోటీచేసి... చట్ట సభలలో సీట్ల కోసం.. భర్తలతోనే పోటీచేసి,ఢిల్లీ సభలో పీఠంవేసీ..... ఢిల్లీ సభలో పీఠంవేసీ.....లెక్చరులెన్నో దంచారు,విడాకు చట్టం తెచ్చారు... లెక్చరులెన్నో దంచారు,విడాకు చట్టం తెచ్చారు..... లేచింది, నిద్ర లేచింది మహిళా లోకం, దద్దరిల్లింది పురుష ప్రపంచం.. లేచింది, నిద్ర లేచింది, నిద్ర లేచింది, మహిళా లోకం..

★★★

చీరల షాపులో రాజా,పద్మ.

రాజా: అదుగో వాళ్ళొస్తున్నారు. — సరోజ,ప్రభాకర్ లోనికి వస్తారు.

పద్మ: ఒక చీర చూపించి––సరోజా ఇదెలావుంది?

సరో:ఛీఛీ. చండాలంగా వుంది. నువ్వేనా సెలెక్ట్ చేసింది?

పద్మ: కాదు .మా అన్నయ్య.

రాజా: చీరల సంగతి నాకు తెలీదని ముందే చెప్పాను. –రాజా,సరోజా పరస్పరం చూసుకుంటారు.

పద్మ——అన్నయ్యతో: ఏవిఁటలా చూస్తున్నావ్?

రాజా: ఏం లేదు. ఈ అమ్మాయిని ఎక్కడో చూసినట్టుగా వుంటే.

పద్మ: ఔనౌను. ఈమధ్య పెళ్ళి చెయ్యాలనుకుంటున్నారు. ఎక్కడైనా ఫొటో చూశావేమో? ఏం ప్రభాకర్ ?

ప్రభా: ఔనౌను.హాండ్ బాగ్

సరో: చాల్లే వూరుకో. ఎవరికీ ఫొటోలు పంపలేదు. –షాపువాడితో: ఈ రెండు పేక్ చెయ్యి. –రాజా సరోజ చూడకుండా ఆమె తెరిచి అందులోంచి నోట్ల కట్టలు తీసి కోటు జేబులో వేసుకుంటాడు. హాండ్ బాగ్ యథాస్థానం లో వుంచుతాడు.

సరోజ పద్మతో: ఈ రెండు నువ్వు తీసుకో. అంతలో షాపుకుర్రాడు చీరల పేకెట్ సరోజకి ఇస్తాడు. ఆమే హాండ్ బాగ్ ఖాళీగా వుండటం చూసి గాభరా పడుతుంది. కుర్రాడితో: వద్దులే రేపొచ్చి తీసుకుంటాను.

రాజా: ఏం?

సరో: డబ్బులు మరిచిపోయాను.

రాజా: పోనీ నేనిస్తాను. తరవాత తిరిగి ఇద్దురుగాని.

సరో: అక్కరలేదండీ.

రాజా: తీసుకోండి.

పద్మ: ఫరవాలేదు సరోజా తీసుకో.——షాపింగ్ ముగించుకుని అందరూ ఇళ్ళకు పోతారు.

★★★

(సశేషం)

COMMENTS